ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
గురువారం 2 అక్టోబరు 2025

నేడు విజయదశమి..



- ఘనంగా అమ్మవారికి పూజలు
- రైటర్‌బస్తీలో రావణ దహనానికి ఏర్పాట్లు

కొత్తగూడెం సాంస్కృతికం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయదశమి వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన దసరాను జరుపుకొనేందుకు సుదూర ప్రాంతాలనుంచి బంధుమిత్రులు, ఆడపడుచులు తమ సొంత ఇళ్లకు చేరుకున్నారు దీంతో ఇళ్లన్నీ సందడిగా మారాయి. దసరా సందర్భంగా రావణ సంహార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కొత్తగూడెంలోని రైటర్‌బస్తీ ఏరియాలో సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ వేడుకను చూసేందుకు వేలాదిగా ప్రజలు తరలిరానుండగా.. ప్రత్యేక శమీ పూజలు నిర్వహించనున్నారు. వాహనాలు, ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేయడం సంప్రాదాయం. అయితే ఈ ఏడాది దసరా, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో మాంసం, మద్యం ప్రియులకు ఇబ్బందిగా మారింది. పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాలయం, ఇతర గ్రామ దేవతల ఆలయాల వద్ద దసరా రోజున కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు తీర్చుకోవడం సంప్రదాయం. కానీ ఈ ఏడాది గాంధీ జయంతి కావడంతో జంతువులను సమర్పించి మొక్కులు తీర్చుకునేవారి పరిస్థితి అయోమయంగా మారింది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత గాంధీజి జయంతికే ప్రాధాన్యమిస్తూ ఆచార సంప్రదాయాలను పక్కన పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.

రామక్షేత్రంలో వేడుకలకు ఏర్పాట్లు

- నేడు దసరా మండపంలో మహా పట్టాభిషేకం, శ్రీరామలీలా మహోత్సవం 2
- మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

శాంతిస్తున్న గోదావరి

- భద్రాద్రి వద్ద తగ్గుతున్న నీటిమట్టం
- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక
- నేడు మరింత తగ్గుతుందని అంచనా


భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం

భద్రాచలం, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం వద్ద గోదావరి శాంతిస్తోంది. మంగళవారం వరకు 50అడుగులకు చేరిన గోదావరి క్రమేపీ తగ్గుతూ బుధవారం సాయంత్రం 6గంటలకు 44.8 అడుగుల తగ్గింది. అయితే మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతూనే ఉండగా.. గురువారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి దిగువకు చేరి నీటిమట్టం మరింత తగ్గే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే కూనవరం, చర్ల మార్గాల్లో కూడా రోడ్లపై వరద నీరు తగ్గడంతో రాకపోకలను పునరుద్ధరించారు. గోదావరి తీరంలో స్నానఘట్టాల వద్దకు భక్తులను అనుమతించడం లేదు. వరద నీరు సాధారణ స్థితికి చేరుకుంటే అనుమతించే అవకాశం ఉంది. స్వామివారికి ఇచ్చే తలనీలాలను కూడా వందగదుల సత్రం వద్దే ఏర్పాటు చేశారు. గోదావరి సాధారణ స్థితికి చేరుకుంటుండటంతో భద్రాచలం వాసులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.





ఈ దసరా.. రైతులకు విజయం చేకూర్చాలి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఈ విజయదశమి రాష్ట్ర రైతులకు మరింత విజయాన్ని అందించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. రైతులు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనలో దేశంలో వరితో పాటు ఆయిల్‌పామ్ సాగులో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, రాష్ట్ర రైతులు దేశానికే ఆదర్శంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుచేసేందుకు రైతులకు అవసరమైన సహకారం అందిస్తోందని, ఫలితంగా ఇప్పటికే 2.70లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోందన్నారు. రాబోయే మూడేళ్లలో పది లక్షల ఎకరాల్లో సాగు చేయించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు ముందుకు రావాలని కోరారు.

శుభాకాంక్షలు తెలిపిన భట్టి, పొంగులేటి

విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయదశమి అందరి జీవితాల్లో ఆనందం నింపాలని, విజయాలను అందించాలని ఆకాంక్షించారు. అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు పోతోందని వారు తమ ప్రకటనల్లో పేర్కొన్నారు. వీరితో పాటు ఎంపీ రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి కూడా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు జేకే కాలనీలో 'దశమి' సంబురాలు

- హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి 4
- రావణ దహనానికి విస్తృత ఏర్పాట్లు





అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్


తోగ్గూడెం అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ రూరల్/కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సెంటర్‌లలోని పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం మండలంలోని తోగ్గూడెంలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ వాటిద్వారా చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలను దృష్టిలో పెట్టుకుని ఆకుకూరలు ఎక్కువగా వేయాలని, పందిళ్ల ద్వారా తక్కువ స్థలంలో ఎక్కువ కూరగాయలు వచ్చే అవకాశం ఉందన్నారు. పశువుల ఎరువు ఉపయోగించాలని సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతల తల్లులతో మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి భోజనం రోజు అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చి చేస్తున్నారా, బాలామృతం పిల్లలకు ఎలా పెడుతున్నారు, పిల్లలు ఇష్టంగా తింటున్నారా అని పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చి ప్రతీరోజు భోజనం చేస్తున్నట్లు వివరించారు. పిల్లలు కూడా బాలామృతం ఇష్టంగా తింటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, సీడీపీవో లక్ష్మి, ప్రసన్న, ఎంపీవో చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శి రవి, సూపర్‌వైజర్ అశోక, ఏఈవో సత్యం, ఈసీ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ జితేష్ వి.పాటిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం, సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు . ప్రతీ ఇంట్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడు లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు.





వన్యప్రాణులకు హాని కలిగిస్తే చర్యలు

కరకగూడెం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వన్యప్రాణులకు హాని కలిగిస్తే చర్యలు తప్పవని సెక్షన్ ఆఫీసర్ చిలకమారి శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని రేగళ్ల పంచాయతీ రేగళ్ల, ఆళ్లపల్లి రహదారి వద్ద సాయంత్రం వాహన తనిఖీలను ఆయన చేపట్టారు. ఆయన వాహనాలను తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వన్యప్రాణులకు హాని కగిస్తే చర్యలు తప్పవని రాత్రి సమయంలో ఈ రహదారి నుంచి ప్రాయాణాలు సాగించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ రహదారి నుంచి రాత్రి సమయంలో పెద్దఎత్తున వాహనాలు తరలి వెళ్తున్నట్లు సమాచారం ఉందని అందుకే రాత్రి సమయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు పుడియం నాగేంద్రబాబు, శ్రీను, సుమాన్, గౌతమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో నాకాబందీ

జూలూరుపాడు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వినోభానగర్ గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం జూలూరుపాడు అటవీరేంజ్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాకాబంధి కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరాను పురస్కరించుకుని అడవి జంతువుల మాంసం, కలప అక్రమ రవాణా నిరోధించేందుకు నాకాబంధిని ఏర్పాటుచేసినట్లు సిబ్బంది తెలిపారు. వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు మల్లయ్య, హనుమంతు, నాసుర్ఫీ ఎఫ్‌బీవోలు రేఖ, విజయలక్ష్మీ, రహీం, నరసింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేనేజర్‌పై వేధింపుల కేసు నమోదు

మణుగూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మణుగూరు ఏరియాలోని కొత్త కొండాపురం గ్రామ సమీపంలో ఉన్న మణుగూరు ఓసీలో ఓబీ పనులు చేపట్టే గౌరవ్ మైనింగ్ కంపెనీ మేనేజర్ కిషోర్ పై వేధింపుల కేసు నమోదు అయింది. కొండాపురం గ్రామానికి చెందిన ఓ మహిళా వర్కర్‌తో మేనేజర్ కిషోర్ కొన్ని రోజులుగా అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా తనను శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన విషయంపై బాధితురాలు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు సీఐ నాగబాబు మేనేజర్ కిషోర్‌పై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మాంసం విక్రయాలు బంద్

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: కార్పొరేషన్ కమిషనర్ సుజాత



పాల్వంచ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మాంస విక్రయదారులకు కార్పొరేషన్ అధికారులు బుధవారం హెచ్చరికలను జారీ చేసారు. కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేసారు. పాల్వంచ డివిజన్ పరిధిలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా మటన్, చికెన్, చేపలు, ఇతరత్రా మాంసంను విక్రయించవద్దని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

విజయదశమి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

భద్రాచలం ఐటీడీఏ పీవో, ఏఎస్పీ వెల్లడి

భద్రాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లు పేర్కొన్నారు. విజయదశమి వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని అన్నారు. హిందూ సంప్రదాయ ప్రకా రం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. తొ మ్మిది రోజుల పాటు దుర్గాదేవిని వివిధ రకాల శక్తి రూపాలతో అలంకరణ చేసి పూజలు చేస్తారని పదో రోజు కుటుంబం అంతా కలిసి ఆనందంగా దసరా పండుగ జరుపుకోవాలన్నారు. అలాగే 4న గోదావరి నదిలో అమ్మవారి విగ్రహాలను భక్తులు, కమిటీ సభ్యులు పోలీసులు ఇచ్చే సూచనలకు అనుగుణంగా నిర్వహించాలని కోరారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమించొద్దు

జూలూరుపాడు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీ నాయకులు నిబంధనలు అతిక్రమించవద్దని ఎంపీడీఓ తాళ్లూరి రవి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎలాంటి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, లబ్దిదారులకు ఆర్థిక సహాయాలు చేయవద్దని తెలిపారు. అనుమతులు లేకుండా ప్రవేట్ భవనాలపై ఫ్లెక్సీలు, ప్రచార సామగ్రి పెట్టవద్దని అన్నారు. సమావేశంలో మండల ఎంసీసీ (మోడల్ కండక్ట్ కోడ్) అధికారి శ్రీనివాస్, ఎస్ఐ బాదావత్ రవి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: పాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

ఆళ్లపల్లి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆ పార్టీ నాయకులకు సూచించారు. బుధవారం ఆయన ఆళ్లపల్లి, గుండాల మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో ఆళ్లపల్లిలో సమావేశమైనారు. అభ్యర్థులు ఎవరైనపట్టికి జడ్పీటీసీ. ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కలిసి కట్టుగా పనిచేసి అభ్యర్థులను గెలిపించాలన్నారు. అనంతరం రెండు మండలాలఎన్నికల్లో పోటీకి ఉన్న ఆశాభాహుల పేర్లను తెలుకుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రామనర్సయ్య, పడిగ సమ్మయ్య, అతహర్, ఖదీర్, ముత్తిలింగం, శ్రీకాంత్, భరత్, రాము, రవి, పాపరావు, సమ్మక్క, సునిత, పర్వీన్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నగదు అందుకుంటున్న విద్యార్థిని

చర్ల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చర్ల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పది, ఇంటర్, నీట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 43 మంది పేద విద్యార్థులకు ఎస్‌కేఎస్ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు బుధవారం చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ సవజీవన్, ఎంఈవో రమణ, మేమున్నా కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ, పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఎస్‌కే సాజహాన్, ముంతాజ్ దంపతులు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం సంతోషకరమన్నారు. 33 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశామన్నారు. అలాగే కొయ్యూరు గ్రామానికి చెందిన అమ్ములు అనే హిజ్రా మెడిసిన సీటు సాధించిన విద్యార్థికి 10 వేల సాయం అందజేశారు. 5 సంవత్సరాల పాటు నగదు సాయం చేస్తానని తెలిపారు. అలాగే చర్ల మండలంలోని పలువురు వ్యక్తులను కూడా ఘనంగా సన్మానించారు. చర్ల మండల ప్రముఖులు ఉన్నారు.

సీపీఎం విజయం కోసం సైనికుల్లా పని చేయాలి

జూలూరుపాడు,అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేస్తుందని సీపీఎం జిల్లా నాయకుడు కొండపల్లి శ్రీధర్ అన్నారు. బుధవారం జూలూరుపాడులోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పార్టీ గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు సీపీఎంకు పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, నాయకులు భానోత్ మధు, ఇస్రా,సుగుణ, వల్లమల్ల చందర్‌రావు, రాములు, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగూడెం డీఈ కార్యాలయంలో బుధవారం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. భద్రాద్రి జిల్లా ఏజీఎం సుభాష్ మాట్లాడుతూ దేశానికి, ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈయు నాయకులు ఎస్ .నిరంజన్, శివరాంజి, జాయేతరావు, ఏ.రామ్‌కుమార్, కె.రాజయ్య, ఎంఏ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణానికి మించింది లేదు: ఎమ్మెల్యే జారె



పార్క్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట రూరల్/ములకలపల్లి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): దాన గుణం, సేవాగుణానికి మించింది మరొకటి ఉండదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేటలోని బస్టాండ్ వెనక ప్రాంతంలో శీమకుర్తి శ్రీరంగం దానం చేసిన దాదాపు రూ.40లక్షల విలువైన స్థలంలో లయన్స్‌క్లబ్ సౌజన్యంలో బల్లలు, ఆట వస్తువులను ఏర్పాటు చేసి పిల్లల కోసం ప్రత్యేకంగా పార్క్‌ను తయారుచేశారు. దాతల సహకారంతో ఏర్పాటు అయిన పార్క్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. స్థలదాత శ్రీరంగం కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఇంతటి విలువైన స్థలం పార్క్‌కు కేటాయించటం ఎంతో అభినందనీయమన్నారు. పార్క్ అభివృద్దికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్ర. ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు రాంబాబు, నాయకులు జూపల్లి ప్రమోద్, లయన్స్ క్లబ్ బాధ్యులు ప్రకాశరావు, మోహనరావు, సీతారామస్వామి, సురేశ్, దుర్గారావు, బ్రహ్మరావు, రమణరావు, ప్రవీణ్, ప్రసాదరావు, రాంబాబు, వెంకటేశ్వరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

స్థానికంలో గెలవాలి

ములకలపల్లి,(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ములకలపల్లి మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల అనుబంధ సంఘ నాయకులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జడ్పీటీసి జిల్లా నాయకులు బత్తుల అంజి, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, గ్రామ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న శివశంకర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సింగరేణి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండీ బి.బలరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఉత్తేజవంతులు చేయడానికి అన్ని విద్యాసంస్థల్లో ఎన్‌సీసీ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సింగరేణి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల హాస్టల్ విద్యార్థుల కోసం కళాశాల అటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని కోరారు. కళాశాల అటాచ్డ్ అనుమతుల కోసం సీఎండీ కృషి చేయాలని శివశంకర్ కోరారు. సింగరేణి విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్థానికల ఎన్నికలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న సయ్యద్

అశ్వారావుపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం కోరారు. బుధవారం పట్టణంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. సలీం మాట్లాడుతూ సీపీఐ బలాన్ని చాటుకునే సమయం ఆసన్నమైందని, పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీలలో విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వగ్గెల అర్జునరావు, గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయ్‌కాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ పర్యటన

మణుగూరు, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ బుధవారం మణుగూరులో పర్యటించారు. మాదిగ జేఏసీ నాయకులు హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో రమేష్‌ను ఘనంగా సన్మానించారు. సమావేశంలో నాయకులు తిరుమల రావు తదితరులు మాట్లాడారు. చిన్న వయస్సులోనే రాష్ట్ర స్థాయి పదవిని పొందడం అభినందనీయమన్నారు. అనంతరం గద్దల రమేష్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎం జోగారావు, డి శ్రీను, డి వెంకటరమణ, టి శ్రీను, ఎస్ కుమార స్వామి, ఎస్ నాగరాజు, ఎం కోటి, కాజిపేట కృష్ణ, నరసింహారావు, అశోక్, తిరుపతి, వెంకటేశ్వర్లు, నవీన్, రోహిత్ నరసయ్య, సుభాష్, చీని, వెంకట్, మధు పాల్గొన్నారు.

రక్తదానం.. మహాదానం



రక్తదానం చేసిన యువకులతో సింగరేణి వైద్యులు

రుద్రంపూర్ (సింగరే ణి), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం.. ప్రాణదానంతో సమానమని సింగరేణి ప్రధాన ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి కిరణ్‌రాజ్ కుమార్ అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసేవిధంగా అవగాహన పెంచుకోవాలని కోరారు. అందుకోసం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యాధికారులు డాక్టర్ ఉష, డాక్టర్ సునీల, డాక్టర్ నారాయణరెడ్డి, డాక్టర్ స్వామి, డాక్టర్ విశ్వమేథ, డాక్టర్ లలిత, ఎంవిటీసి మేనేజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ట్రస్టు ద్వారా విద్యా, వివాహాలకు సహాయం కోరు పేద ఆర్యవైశ్యుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు శ్రీవాసవీ ఆర్యవైశ్య విద్యా - వివాహ ట్రస్ట్ అధ్యక్షుడు సీహెచ్ దేవీప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించడమే ధ్యేయంగా 2012లో ట్రస్ట్ ఏర్పాటు చేశారన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యా, వివాహాలకు పాల్వంచ, కొత్తగూడెం, బూర్గంపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ, దమ్మపేట, సుజాతనగర్, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాలలకు చెందిన పేద ఆర్యవైశ్యుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అక్టోబరు 6 నుంచి 14 లోపు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకోసం సెల్ నెంబర్ 9848183504 నందు సంప్రదించాలని సూచించారు.

గాంధీనగర్‌లో అన్నదాన కార్యక్రమం

పాల్వంచ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పాల్వంచ మునిసిపాలిటీ పరిధి గాంధీ నగర్ అమ్మవారి మండపంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరా నవరాత్రులలో భక్తుల పూజలందుకున్న కనకదుర్గ అమ్మవారి మండపంలో ఆలయ కమిటీ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో 5వ వార్డు ప్రజలతో పాటు చుట్టుప్రక్కల వార్డుల ప్రజలు సుమారు 500 మంది ఈ అన్నధాన కార్యమంలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్నధానం స్వీకరించారు. కార్యక్రమంలో కేసుపాక వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ధారా నరసింహారావు, కొత్తపల్లి విజయ్, కోయిల శివ, లక్ష్మి, పద్మ, దుర్గ, కళ్యాణ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం

చుంచుపల్లి, అక్టోబరు1(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా విద్యానగర్ కాలనీలోని తెలంగాణ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ భవన్‌లో బుధవారం నిర్వహించారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన నలుగురు సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సురేష్‌కుమార్, సీతారామశాస్త్రీ, రామానుజ స్వామి, కేశవరావు, సామ్యూల్, విజయమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రామక్షేత్రంలో వేడుకలకు ఏర్పాట్లు

- నేడు దసరా మండపంలో మహా పట్టాభిషేకం, శ్రీరామలీలా మహోత్సవం
- మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దేవస్థానం ఈవో

భద్రాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : రామక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం విజయదశమి వేడుకలు నిర్వహించనున్నారు. స్థానిక దసరా మండపంలో శ్రీరామలీలా మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గత నెల 23నుంచి గురువారం వరకు శ్రీరామాయణ మహాపారాయణ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో స్వామి వారికి ఉదయం ఆలయంలో శ్రీరామ మహాపట్టాభిషేకం, చిత్రకూట మండపంలో సంక్షేప రామాయణ హోమం, సాయంత్రం కూనవరం రోడ్డులోని దసరా మండపంలో విజయోత్సవం (శమీ పూజ) శ్రీరామలీలా మహోత్సవం నిర్వహించనున్నారు. శ్రీరామలీలా మహోత్సవం నిర్వహించే దసరా మండపం వద్ద ఏర్పాట్లను దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఇంజనీరింగ్ విభాగం ఈఈ వి.రవీంద్రనాథ్, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. దసరా మండప ప్రాంగణాన్ని సిద్ధం చేయడంతో పాటు శ్రీరామలీలా మహోత్సవంలో భాగంగా రావణాసురుడి ప్రతిమను దహనం చేసేందుకు సిద్ధం చేస్తున్నారు.

శరన్ననవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్న లక్ష్మీతాయారు అమ్మవారు బుధవారం మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. శ్రీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం ధరింపజేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



అమ్మవారికి ఉయ్యాల అందజేస్తున్న కొత్వాల, సభ్యులు

పెద్దమ్మ తల్లికి ఉయ్యాల బహూకరణ

పాల్వంచ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పాల్వంచ మండలంలోని కె.పి. జగన్నాథపురం లోగల కనకదుర్గ దేవాలయం పెద్దమ్మ తల్లికి సుమారు రూ.60 వేల విలువ గల ఉయ్యాలను సహకార సంఘం అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు దేవస్థానం పాలక మండలికి బుధవారం అందజేశారు. పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఉయ్యాలను బహూకరించిన రవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, పాలక మండలి సభ్యులు, మాజీ జడ్పీటీసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్టీఏ డైరెక్టర్ బాదర్ల జోషి, గ్రామస్థులు కొండం పుల్లయ్య, బండపెల్లి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇదెక్కడి అన్యాయం?

● రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుపై పలువురి ఆందోళన

అశ్వారావుపేట రూరల్ / అశ్వారావుపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానికులకు కాకుండా ఎక్కడో ఉన్నవారికి రెండు పడక గదుల ఇళ్లను కేటాయించి.. పేదలకు అన్యాయం చేస్తున్నారంటూ అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నందమూరినగర్ వాసులు బుధవారం జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. ఆందోళన సందర్భంగా ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వివరాల్లోకి వెళితే.. మున్సిపాలిటీ పరిధిలోని నందమూరినగర్ వద్ద గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను అధికారులు మూడు రోజుల క్రితం కేటాయించారు. అయితే తమ ప్రాంతంలో నిర్మించిన ఇళ్లల్లో సగం ఇళ్లను ఇక్కడ పేదలకు కేటాయిస్తామని చెప్పిన అధికారులు.. వివిధ ప్రాంతాలకు చెందిన వారికి కేటాయించారంటూ నందమూరినగర్‌కు చెందిన పలువురు ఆందోళనకు దిగారు. రాష్ట్ర సరిహద్దులో చెక్‌పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఆందోళనతో వాహనా లు భారీగా నిలవగా.. ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న ఎస్సై రామ్మూర్తి తన సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకుని కాలనీవాసులతో మాట్లాడా రు. సమస్య పరిష్కారానికి రెవె న్యూ అధికారులను



ఆందోళనకారులను సముదాయిస్తున్న పోలీసులు

కలవాలని సూచించారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు. అనంతరం పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఇక్కడే అనేక మంది పేదలు ఉన్న తమ ప్రాంతం వారిని కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి కేటాయించారని తెలిపారు. అధికారులు స్పందించి నిజమైన పేదలకు ఇళ్లను కేటాయించాలని లేదంటే ఆందోళన చేపడతామని తెలిపారు. అనంతరం నందమూరి కాలనీకి చెందిన పలువురు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో అరుణ, పాలపర్తి ఝాన్సీ మందాల నాగమణి, బూక్యా లలి, మాడి సాల్మన్, కృష్ణవేణి ఉన్నారు.



మాట్లాడుతున్న ఆయిల్‌పామ్ గ్రోయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర ప్రసాద్

4న లింగాలపల్లిలో ఆయిల్‌పామ్ రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం

» హాజరు కానున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యేలు

అశ్వారావుపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దమ్మపేట మండలం లింగాలపల్లిలోని వెంకట్ పామాయిల్ తోటలో ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని టీఎస్ ఆయిల్‌పామ్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం పామాయిల్ కర్మాగారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఆయిల్‌పామ్ తోటలు బాగా విస్తరిస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో 10 లక్షల ఎకరాలలో పామాయిల్‌ను విస్తరించాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో పామాయిల్ మినిమమ్ గ్యారంటీ ధర సాధన, ఉత్పత్తి, క్రషింగ్, సాగు, రాయితీలు వంటి సమస్యలను మంత్రి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లడం.. అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఏ విధంగా పరిష్కరించాలనే విషయమై చర్చించేందుకు ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమ్మేళనంలో తెలంగాణలోని పామాయిల్ రైతులు అందరూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రైతులు బండి భాస్కరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మొగళ్ళపు చెన్నకేశవరావు, మోహనరావు, కాసాని పద్మశేఖర్, బాలయ్య, కెవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ఆదికర్మయోగి అభియాన్‌పై 'కేంద్ర గిరిజన' శాఖాధికారుల సమీక్ష

భద్రాచలం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఏజె న్సీ ప్రాంతంలో అమలు చేస్తున్న ఆది కర్మయోగి అభియాన్ పథకం తీరును కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి వీలు నాయర్ బుధవారం భద్రాచలం ఐటీడీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు ఏజెన్సీ ప్రాంతంలో పథకం అమలుతీరును వివరించారు. ప్రతీ గ్రామ పంచాయతీలో ఆదిశేవా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ గ్రామంలో సాతి సహాయోగులను నియమించిన ప్రతీ అంశాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచాలని అన్నారు. గ్రామంలోని సమస్యలతో పాటు ఇంటింటికి తిరిగి ఆ కుటుంబాల సమస్యలను కూడా తెలుసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డీపీవోగా రాంబాబు బాధ్యతల స్వీకరణ



రాంబాబు

చుంచుపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా డీపీవోగా తేజావత్ రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లాలో డీఎల్‌పీఓగా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతిపై భద్రాద్రి జిల్లా డీపీఓగా నియమితులయ్యారు. నూతనంగా ఐడీవోసీలో బాధ్యతలు స్వీకరించిన డీపీఓ కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

టన్ను రూ.19,400కు పెరిగిన పామాయిల్

అశ్వారావుపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ గెలల ధర సెప్టెంబరు నెలలో టన్ను ధర రూ.19,400కి పెరిగింది. ఈ మేరకు ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి ప్రకటించారు. గత నెలలో టన్ను పామాయిల్ గెలల ధర రూ.19107-00 ఉండగా.. ఈ నెలలో టన్నుకి రూ.293 పెరిగింది. జూలై నెలలో టన్ను పామాయిల్ గెలల ధర రూ.18052లు ఉండగా.. మూడు నెలల్లో టన్నుకి 1348 పెరిగింది. పామాయిల్ సీజన్‌గా చెప్పబడే ఈ నెలల్లో పామాయిల్ గెలల ధర రోజు రోజుకూ పెరగడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుంది.

డీఎస్పీగా చుంచుపల్లి వాసి

చుంచుపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రకటి ంచిన గ్రూప్ - 1 పరీక్షా ఫలితా ల్లో చుంచుపల్లి మండల వాసి షేక్ యూనస్ వకార్‌కు డీఎస్పీ గా ఉద్యోగం వరించింది. మండలంలోని రాంనగర్‌లో నివసిస్తు న్న షేక్ యూనస్.. ఎంతో కష్టపడి, తొలి ప్రయత్నంలో నే గ్రూప్ - 1లో పోలీస్ శాఖలో డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించారు. యూనస్ తండ్రి మహమ్మద్ ఖాసీం న్యాయవాది కాగా.. తల్లి మున్‌తాజ్‌బేగం ప్రైవేట్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు.



నేడు పామాయిల్ కలెక్షన్ సెంటర్ ప్రారంభం

ములకలపల్లి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మండల పరిదిలోని జగన్నాధపురం గ్రామంలో టిజి ఆయిల్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పామాయిల్ కలెక్షన్ సెంటర్‌ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఉదయం గం.8లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్షన్ సెంటర్ ఇన్‌చార్జ్ కాసాని నాగ ప్రసాదు తెలిపారు. ములకలపల్లి, పాల్వంచ, కొత్తగూడెం తదితర ప్రాంతాలతో పాటు టీజీ ఆయిల్‌ఫెడ్ ప్రాంతాల పరిదిలోని పామాయిల్ గెలలను నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రంలో తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. రైతులు అప్పారావుపేట పామాయిల్ ప్యాక్టరీకి వెళ్లకుండా నేరుగా ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పామాయిల్ గెలలు తీసుకుంటామని పరిసర ప్రాత పామాయిల్ రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కోటమైసమ్మ జాతర ప్రారంభం



బోనాలతో తరలివస్తున్న మహిళలు

ఇల్లెందురూరల్,అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ నిజాంపేట కోటమైసమ్మ జాతర బుధవారం ప్రారంభం అయింది. జాతర సందర్భంగా గ్రామపంచాయితీ లోని రేపల్లెవాడ, నిజాంపేట, కట్టుగూడెం గ్రామాలనుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. డబ్బు వాయిద్యాలతో కోలాటం ఆడుతూ పెద్ద ఎత్తున్న మహిళాలు కోటమైసమ్మ అమ్మవారికి బోనంతో తరలివచ్చి మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సుర్నపాక కోటేశ్వరావు, వర్స రామనాదం, పూనెం శ్రీరాములు, దొంతు లక్ష్మయ్య, రచ్చ నాగేశ్వరావు, వర్స రామకృష్ణ, వర్స భద్రం, గంగారపు వెంకన్న, గంగారపు కోటేశ్వరావు, అమడగాని ఉపేందర్, మాజీ సర్పంచ్ అలెం కౌసల్య, మూతి మత్యాలు, కల్తి స్వామి, ఎడారి కోటయ్య, సుదనపు కోటి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సీఎండీకి ఐఎన్‌టీయూసీ కృతజ్ఞతలు

కొత్తగూడెం టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కోల్ ఇండియా స్థాయిలో కబడ్డీ పోటీలను కొత్తగూడెంలో నిర్వహించేందుకు అనుమతించిన సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయుసీ ఉపాధ్యక్షులు ఎండి. రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు సింగరేణి చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఛైర్మన్ బలరాంను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా జయశంకర్ గ్రౌండ్‌లో రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు శ్రమిస్తున్న బలరాంను అభినందించారు.

దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

- జేకే కాలనీ గ్రౌండ్‌లో రావణ దహనం
- హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



సింగరేణి గ్రౌండ్‌లో వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

ఇల్లెందు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత వైభవంగా ఇల్లెందులో జరిగే దసరా ఉత్సవాలకు నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు గావించారు. గురువారం జరగనున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య నిర్వాహక కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు. సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో జరగనున్న దసరా ఉత్సవాలకు ఈ ఏడాది ముఖ్య అతిధిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా ప్రజలు హాజరవుతున్న ఇల్లెందు దసరా ఉత్సవాలను ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మైసూరు దసరా ఉత్సవాలను తలపించే రీతిలో కన్నుల పండుగగా జరిగే ఇల్లందు దసరా ఉత్సవాల్లో రావణ వధ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది ప్రత్యేకంగా జమ్మి చెట్టు, పాలపిట్ట దర్శనాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను అలరించేందుకు సినీ సంగీత విభావరితో పాటు జబర్దస్త్ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య విలేకరులతో మాట్లాడుతూ దసరా వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహక కమిటీని ఆదేశించారు. భక్తులకు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

పోలీసుల భారీ బందోబస్తు: డీఎస్పీ



దసరా ఉత్సవాల సందర్భంగా ఇల్లందు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో భారీ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ చంద్రభాను తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అదనపు పోలీసు బలగాలను మోహరించామన్నారు. ఇల్లెందులో దసరా వేడుకలతో పాటు సమీపంలోని సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి గ్రామంలో జాతర వేడుకలు సైతం జరుగుతుండడంతో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి పట్టణంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉత్సవాలలో రౌడీషీటర్లపై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ తాటిపాముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు



అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం: సీపీఐ



మాట్లాడుతున్న పుల్లారెడ్డి

మణుగూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మణుగూరు మండలంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అన్ని స్థానాల్లో పోటీలో ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పట్టణ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మండలంలో ఉన్న మొత్తం 11 ఎంపిటీసీ స్థానాలకు జెడ్పిటీసీకి సీపీఐ పార్టీ తరుపున అభ్యర్థులను బరిలో నిలిపి పోటీ చేయనున్నామన్నారు. ఎంపిటీసీ స్థానాల్లో పోటీలో ఉండటమే కాకుండా మండలంలోని అన్ని పంచాయతీల్లో వార్డు స్థానాల్లో సీపీఐ పార్టీ అభ్యర్థులను బరిలో దింపనున్నామని తెలిపారు. సమావేశంలో మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సింగరేణి ఏఐటీయూసీ నాయకులు రాంగోపాల్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సొందె కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎండీని కలిసిన వైరా ఎమ్మెల్యే



ఛైర్మన్ బలరాంను సత్కరిస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొత్తగూడెం టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వైరా నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ఇటీవల ఉత్తమ సీఎండీగా అవార్డు అందుకున్న బలరాంను సత్కరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. సిఎస్ఆర్ నిధుల కేటాయింపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి లీగల్ అడ్వైజర్ ఎల్లంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, గుగులోత్ కృష్ణ, మాలోత్ విఘ్నేష్ నాయక్, బోడా గణేష్, పిఏలు రవీందర్, రాజేష్‌లు పాల్గొన్నారు.

మహా చండీయాగం

జూలూరుపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు బుధవారం అమ్మవారు భక్తులకు మహిషాసురమర్ధిని దేవి అలంకరణలో భక్తలకు దర్శనమించారు. జూలూరుపాడులోని రామాలయం వద్ద మండపంలో మహా చండీయాగాన్ని నిర్వహించారు. భక్తులు యాగంలో పాల్గొన్ని ప్రతేక పూజలు చేశారు.